

Certified Mutual Fund Distributor & Financial Consultant

RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation




RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

అక్టోబర్ : 29 మంగళవారం సంపుటి : 28 సంచిక : 257


## మునిసిపల్ స్థలం కబ్జా చేసిన మైనారిటీ నాయకులు





### - పట్టించుకోని అధికారులు

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 28) : ప్రభుత్వం మారినా, పాలకులు మారినా అక్రమార్కులు విక్రమార్కుల్లా వ్యవహరిస్తూనే ఉన్నారు.గత ప్రభుత్వంలో అప్పటి ప్రజాప్రతినిధులకు తొత్తులుగా ఉన్నవాళ్లే, ఇప్పుడు ప్రజా ప్రతి నిధులకు తొత్తులుగా మారిపోయి అక్రమల పరంపర నిరంతరాయం కొనసాగిస్తూనే ఉన్నారు.గత ఐదు సంవత్స రాల నుండి మార్కాపురం పట్టణంలో భూ ఆక్రమణలపర్వం యధావిధిగా కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ భూమి, ప్రైవేటు భూములను ఆక్రమించుకుంటూ సాధారణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైనం మార్కాపురం లో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. పురపాలక సంఘానికి చెందిన ఓ ఖరీదైన స్థలంపై మైనార్టీ నాయకులు కన్నేసి, దాన్ని కబ్జా చేసేందుకు పట్టపగలే ప్రయత్నించిన వైనం ఒక్కసారిగా మార్కాపురంలో ప్రకంపనలు సృష్టించింది. అధికారులు ఎంక్రోచ్మెంట్ పేరుతో బడ్డీలను తొలగిస్తూ హీరోలై ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. 2లో

## మొక్కుబడి సమాచారం ఇస్తే సహించను

### - మీకోసం లో 242 అర్జీలు
### - కలెక్టర్ తమీమ్ అన్సారియా



అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 28): ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు.ప్రజలకు 2లో

## నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయించే వారిపై చట్ట ప్రకారం చర్యలు



- జిల్లా ఎస్పీ దామోదర్

అగ్ని న్యూస్, ఒంగోలు (అక్టోబర్ 28) : దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించి టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ దామోదర్ హెచ్చరించారు.జిల్లాలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు లైసెన్సు కల్గిన వారు ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి ఉండాలని, బాణసంచాలు, పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదని, శాశ్వత, తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలని, బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోని విక్రయించుకోవాలన్నారు.షాపుల వద్ద మండే స్వభావం కల్గిన వస్తువులు ఉంచరాదని,నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని, ఆ పరిసరాల్లో ఏమి చేయాలో ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి అని అన్నారు.చిన్న పిల్లలను, బాణా సంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచుకోరాదని, లైసెన్స్ లు కల్గిన దుకాణ దారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని, బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలని సూచించారు. నిబంధనలు 2లో

## నేడు వెలుగొండ ప్రాజెక్టు ను పరిశీలించనున్న మంత్రి నిమ్మల



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 28) : రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెలుగొండ ప్రాజెక్టు ను పరిశీలించనున్నారు. ఆయన నేటి ఉదయం వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలను పరిశీలించనున్నారు. అనంతరం జలవనరుల శాఖఅధికారులు, రెవిన్యూ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవితో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీ పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు.

## గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య లేకుండా చూడాలి

### - విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు(అక్టోబర్ 28): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ట్రాన్స్ఫార్మర్ల కొరత, పంట పొలాలకు విద్యుత్ సప్లై, ట్రాన్స్ఫార్మర్స్ అవసరాలు, గ్రామీణ ప్రాంతాల్లో లోవోల్టేజ్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో సబ్ స్టేషన్ల 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
29 మంగళవారం , అక్టోబర్ 2024

## మునిసిపల్ స్థలం కబ్జా చేసిన మైనారిటీ నాయకులు

మొదటి పేజి తరువాయి

అయితే ఇలాంటి అక్రమార్కులను మాత్రం పట్టించుకోకుండా ప్రజల్లో చిన్నచూపు చూడబడుతున్నారనే విషయాన్ని గుర్తించాలి. ఇంతకు ఏం జరిగిందంటే..,పట్టణం లోని కొండేపల్లి రోడ్ లో ఉన్న మున్సిపాలిటీ లెట్రిన్ స్థలాన్ని కొంత మంది మైనారి టీ నాయకులు ధ్వంసం చేశారు.పట్టపగలే ప్రోక్లైన్లతో దగ్గర ఉండి ధ్వంసం చేస్తున్న వైనం కనిపిస్తుంది.గత ప్రభుత్వంలో గ్రామ సచివాలయం , గ్రంథాలయమని, ఆ తర్వాత బిసి వర్గాల కమ్యూనిటీ హాల్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తు తము మున్సిపాలిటీలోఎటువంటి తీర్మానాలు లేకుండానే మాకు కేటాయించారని సదరు మైనారిటీ నాయకులు ధ్వంసం చేస్తున్నట్లు సమాచారం. మునిసిపల్ అధికా రులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అని జనం విమర్శిస్తున్నారు.

## మొక్కుబడి సమాచారం ఇస్తే సహించను

మొదటి పేజి తరువాయి

మొక్కుబడి సమాచారం ఇచ్చినా, సమాధానం ఇచ్చినా సహించేది లేదని స్పష్టం చే శారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీక రించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 242 అర్జీలు వచ్చాయి అని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెం టనే పరిష్కరించాలి అని అన్నారు.పిటిషన్లు రీ ఓపెన్ కాకుండా చూడాలనిచెప్పారు. అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని, మొక్కుబడి సమాధానాలతో అర్జీదారు లకు ఎండార్స్మెంట్ ఇచ్చేసి సమస్యను పరిష్కరించినట్లుగా రికార్డులలో చూపితే స హించబోనన్నారు. క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కావాల్సిందేనని, పరిష్కరించలే ని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలని ఆమె స్పష్టం చేశారు.సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా అవినీతికి వ్యతిరేకంగా, బాధ్యతగ ల పౌరునిగా ప్రవర్తిస్తామంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది తో కలెక్టర్ ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలె క్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వర కుమార్, లోకేశ్వరరావు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య లేకుండా చూడాలి

మొదటి పేజి తరువాయి

ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని, సోలార్ విద్యుత్ సప్లై, వినియోగం తదితర అంశాల పై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ డీఈ, ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయించే వారిపై చట్ట ప్రకారం చర్యలు

మొదటి పేజి తరువాయి

ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో అక్రమంగా తయారయ్యే టపా సులు, సరఫరా, విక్రయాలు చేసే వారిపై నిఘా ఉంచాలని, టపాసుల స్టాల్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు పాటిం చు విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతర తనిఖీలు నిర్వహించి మతాబుల దుకాణాల వద్ద భద్రత చర్యలను ఎప్ప టికపుడు పరిశీలన చేయాలని, ముందస్తు జాగ్రత్తలు వల్లనే ప్రమాదాలను నివారించగలమని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సాధ్యమైనంతవరకు కాలు ష్యరహిత టపాసులనే కాల్చాలని, టపాసులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని, సిల్క్ వస్త్రాలు ధరించ వద్దని, అదేవిధంగా ప్రజలకు, రోడ్డు వెంబడి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా టపాసులు కాల్చాలని తెలి యజేశారు. ముఖ్యంగా పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అత్యవసర సమ యంలో ఫైర్ స్టేషన్ కు 101, పోలీస్ డయల్ 100,112 లకు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లే దా స్థానిక పోలీసుల కు గాని తెలియ చెయ్యాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీసులకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మని జిల్లా ఎస్పీ తెలిపారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్28):పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం పట్టణంలోని సీఐ ప్రభాకర్ రావు, ఎస్సై చౌడయ్య ల ఆధ్వర్యంలో ము స్లిం యూత్ సొసైటీ పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో రక్తదానం శిబిరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఘనంగా ఏ ర్పాటు చేశారు. ముందుగా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పోట్ల గోవిందు తో ఈ రక్తదాన శిబి రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని యువత స్వచ్ఛందం గా ముందుకు వచ్చి రక్తదానం చేసి మరొకరికి ప్రాణభయ స్థితిలో ఉన్నవారికి సహాయం చేయాలని ఆయన తెలిపారు




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు నిధులు కేటాయించాలి



- సిపిఐ నాయకులు చెన్నయ్య

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్28):పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తికి, నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిష్కారానికి ఈ బడ్జెట్లోనే 2 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని, ప్రాజెక్టు నికర జలాలు కేటాయించాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. జూనియర్ అసిస్టెంట్ కృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా, పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి, వర ప్రదాయిని అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు 1996లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టు 80% వరకు పూర్తి అయింది. ఇంకా 2వ టన్నెల్ 5 కిలోమీటర్ల మేర లైనింగ్ వర్క్, టన్నెల్ నుండి రిజర్వాయర్ వరకు త్రవ్విన కెనాల్ కు 5 కిలోమీటర్ల లైనింగ్ వర్క్, పూర్తికాని పనులను పూర్తి చేయడానికి షుమారు 800ల కోట్లు అవసరమవుతాయని, రిజర్వాయర్ 11 ముంపు గ్రామాల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లబ్ధిదారులు 7500 మందికి పరిష్కారం చేయడానికి 1065 కోట్లు అవసరం అవుతాయని మొత్తం మీద 2000 కోట్ల వరకు అవసరం అవుతాయని ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ వర్గాల ద్వారా తెలిసిందన్నారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్ట్ కెనాల్ పనులు పూర్తి చేయాలన్నారు. కెనాల్ కు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. ప్రాజెక్టు నికరజలాలు కేటాయించాలని జి.ఓ. చేయాలన్నారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి నక్క తిరుపతయ్య, మన్నే సాంబశివరావు, ఎన్. యోగయ్య, మొగిలి చిన్న వెంకటేశ్వర్లు, ఎన్ బ్రహ్మయ్య, డి దస్తగిరి, తదితరులు ఉన్నారు.

## పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే ముత్తుముల



అగ్నిన్యూస్,గిద్దలూరు(అక్టోబర్28):పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న అనంత లక్ష్మి పదవీ విరమణ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధి గా పాల్గోని వారి దంపతులకు పూలమాల, శాలువా వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## డిఎస్పీ నాగరాజు ని సత్కరించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్28): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ నాగరాజు, సీఐ ప్రభాకర్ రావు, ఎస్సై చౌడయ్య ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన డిఎస్పికి సూపర్నెంట్ కు బీసీ సంక్షేమ సంఘం వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం నియోజవర్గ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, ముత్తుకూరు వెంకటేశ్వర్లు, బంగ్లా సుబ్బయ్య ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఆవుల వెంకటేష్, ఆవుల నాగరాజు, పాలడుగు లాలు రక్తదానం చేశారు. ఈ సందర్బంగా డిఎస్పీ, సీఐ,ఎస్సై వీరిని అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు.

## బాషావలికి ఉత్తమ ప్రతిభ రివార్డు




- అభినందించిన సిఐ,యస్సై సిబ్బంది

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్28):పోలీసు శాఖలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను చూపి,నాలుగు కీలక కేసులను త్వరితగతిన చేదించినందుకు కానిస్టేబుల్ పి,బాషావలి ఉత్తమ ప్రతిభ రివార్డు అందుకున్నారు. యర్రగొండపాలెం పోలీసుస్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న పి,బాషా వలి పట్టణంలోని రాళ్ళవాగు సమీపంలో వృధ్ధురాలి హత్యకేసులో నిందితుడైన చత్తిస్ గడ్ రాష్ట్రానికి చెందిన సుషెన్ ను 12 గంటల్లో సిసి ఫుటేజీ ద్వారా గుర్తించారు. అలాగే మరో హత్య కేసులో నిందితుడు చెంచు పాములకాలనీకి చెందిన ఓరుగంటి రాజేష్ ను 6 గంటలలో సీసీ ఫుటేజీ ద్వారా నిందితుడిని గుర్తించారు.ద్విచక్ర వాహన చోరికేసులో నిందితుడైన ఆవుల బ్రహ్మయ్య ను ఇందిరమ్మ కాలనీ సమీపంలో గంటవ్యవధిలో పట్టుకుని మూడు కేసులను పీ బాషా వలి గుర్తించారు. ఆయన ప్రస్తుతం కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తు పీఎస్ ఎస్‌హెచ్ఓ లకు కూడా ఆయన మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ ప్రభాకరరావు మాట్లాడుతు పోలీసు శాఖలో ఉన్నతాదికారుల ఆదేశాలు పాటిస్తు నిజాయితి సేవలు అందించి కీలక కేసులలో ప్రతిభ చూపిన పి,బాషావలి రాష్ట్ర డిజిపి ఇచ్చే ఎబిసిడి అవార్డుకు కూడా అర్హుడని అభినందనలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# 75 వసంతాల వేడుక.. అపురూపం ఆ పూర్వ విద్యార్థుల కలయికకు వేదిక

## - పైలాన్ ను ఆవిష్కరించిన ఎంపీ మాగుంట,ఎమ్మెల్యే కందుల








(అగ్ని న్యూస్,తర్లుపాడు) మండల కేంద్రం తర్లుపాడు లో 1949వ సంవత్సరంలో అప్పటి నేరెళ్ల కుటుంబీకులు రామయ్య, వెంకట శేషయ్య, వెంకట రామయ్య ల స్థల ప్రధానం తో గ్రామస్తుల ఆర్థిక సహకారాలతో తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవిర్భవించింది. ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞాన వేదికగా నిలిచింది. ఎంతో గొప్ప విలువలు కలిగినటువంటి ఈ పాఠశాల 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా డైమండ్ జూబ్లీ వార్షికోత్సవ కార్యక్రమాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సుధాకర్ ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా నిర్వహించారు.మహా యజ్ఞంలా సాగిన 75వ డైమండ్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలకు ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థుల ఆర్థిక సహాయ సహకారాలతో పాఠశాల తరగతి గదులు, ప్రాంగణంతో పాటు విద్యార్థినీ, విద్యార్థులకు భోజన వసతి సముదాయ రూములు, సైన్స్ విజ్ఞాన వేదిక కేంద్రాలు వంటివి కొత్తగా రూపుదిద్దుకున్నాయి.75వ డైమండ్ జూబ్లీ వజ్రోత్సవ వేడుకలు జిల్లాలోనే కాదు రాష్ట్రంలో తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శంగా నిలవాలన్న సదుద్దేశంతో ఎంతో దృఢ సంకల్పం తో రాత్రి, పగలు తేడా లేకుండా ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల శ్రమతో కొత్త విద్యార్థులకు సరికొత్త జ్ఞాన వేదికగా పరిచయం చేశారు. ఈ విశిష్టమైన కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదటిసారిగా వచ్చిన ఇరువురికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ సాధార స్వాగతం పలికారు.అనంతరం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా 75వ వజ్రోత్సవ స్థూపాన్ని రిబ్బన్ కట్ చేయగా, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల పైలాన్ స్థూపాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయ సహకారాలతో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థినీ, విద్యార్థుల భోజన శాలలను, అన్ని అభివృద్ధి పనులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు, విద్యార్థులతో కలిసి అలరించారు. స్థల దాతలను, ఈ పాఠశాల అభివృద్ధి కొరకు లక్ష రూపాయలు పైన ఇచ్చిన దాతలను, పాఠశాల సిబ్బందిని, ఎంపీ, ఎమ్మెల్యే లు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ 75 సంవత్సరాల ఈ వజ్రోత్సవ వేడుకలుఈ పాఠశాల జరుపుకోవడం ఎంతో సంతోషకరమని,ఈ పాఠశాల పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడే ఇంటర్మీడియట్ పూర్తి చేసేందుకు ఇంటర్మీడియట్ కళాశాలను మంజూరు చేయిస్తానని తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధి కొరకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అలాగే బీసీ హాస్టల్ ను మంజూరు చేయుటకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు,పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.














## పెండింగ్ ఫీజులు విడుదల చేయాలని విద్యార్థుల నిరసన

అగ్నిన్యూస్,మార్కాపురం(అక్టోబర్28):పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కాపురం పట్టణ కార్యదర్శి శివ సాయికుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్,ఇతర కోర్సులు చదువుతున్న 47423 మంది విద్యార్థులకు 2023-24సంవత్సరానికి సంబంధించి ఒక క్వార్టర్ మాత్రమే విడుదల చేసారనీ మిగతా 3క్వార్టర్లు విడుదల కాలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా గత ఏడాదికి సంబంధించి 1,093,289,253(109 కోట్ల 32లక్షల 89వేల 253రూపాయలు) పెండింగ్ లో వున్నాయనీ, 2024-25 విద్యాసంవత్సరానికి 3వ క్వార్టర్ గడుస్తున్నా నేటికీ విడుదల కాలేదనీ గత ఏడాది ఈఏడాది కలిపి సుమారు 218కోట్లు పెండింగ్ ఉందన్నారు.త్వరలో డిగ్రీ,ఇంజినీరింగ్,ఇతర సెమిస్టర్ పరీక్షలు జరగనున్నాయనీ పరీక్షలకు ముందుగానే విద్యార్థులు ఫీజు బకాయిలు కాలేజీకి చెల్లించాలని ఒత్తిడి ఉందన్నారు.ఒకవైపు పరీక్షలు ఒత్తిడి మరోవైపు ఫీజులు ఒత్తిడితో విద్యార్థులు సతమతం అవుతున్నారని, పి జి విద్యార్థులకు రావాల్సిన బకాయిలు నేటికీ పెండింగ్ లో వున్నాయి. జి ఓ నంబర్ 77రద్దు చేసి పీజీ కి రియంబర్స్ మెంట్ కల్పించాలన్నారు.సంక్షేమ హాస్టళ్లకు మెస్ చార్జీలు పెండింగ్లో ఉన్నాయనీ, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, చరణ్, దేవదాస్, జాన్సన్, సాయి, గంగాంజి, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దగ్గుపాటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎరిక్షన్ బాబు తో భేటీ అయిన స్వచ్ఛంద సంస్థ మేనేజర్ లక్ష్మి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్28):తెలుగు దేశం పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గం ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబు ను పార్టీ కార్యాలయంలో డేట్టోల్ బానేగా స్వస్థ ఇండియా సార్డ్స్ -గ్రామాలయ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డా.లక్ష్మి తోడేటి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రకాశం జిల్లా లో చేయుచున్న కార్యక్రమ వివరాలను, పశ్చిమ ప్రాంత మండలాలు యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లల చెర్వు, పెద్దారవీడు, దోర్నాల మండలంలో 100 ప్రభుత్వ పాఠశాలల ను ఎంపిక చేసి విద్యార్థులకు డేట్టోల్ స్కూల్ హైజిన్ ఎడ్యుకేషన్ (హ్యాండ్ వాష్ )కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. టీచర్ కరిక్యులం అదేవిదంగా స్టూడెంట్ వర్క్ బుక్స్ ని వివరించడం జరిగింది.

# అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

## - కమిషనర్ ఛాంబర్ లో బైఠాయింపు
## - ఎస్ఐ కాళ్ళు పట్టుకుని వేడుకోలు



అగ్ని న్యూస్,మార్కాపురం( అక్టోబర్ 28): అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలని కోరుతూ గత 13 రోజులుగా మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ అధికారులునుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో సోమవారం మున్సిపల్ కమిషనర్ చాంబర్ వద్దకు వెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని , సమస్యలు పరిష్కరించే వరకు ఇక్కడే ఉంటామని సమాధానం చెప్పే వరకు బయటకు వెళ్ళమని ఛాంబర్ లో బైఠాయించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ 13 రోజులుగా కార్మికులు రోడ్ల మీద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ అధికారులకు గాని, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు గాని ఏమాత్రం కనికరం లేదని అన్నారు.రాజ్యాంగ బద్ధంగా పాలన చేస్తామన్న పాలకులు, అధికారులు నియమ నిబంధనలు తుంగలో తొక్కి కార్మికుల పొట్ట గొట్టే చర్యలకు పూనుకుంటున్నారని అన్నారు. మా సమస్య పరిష్కారం అయ్యేవరకు మీ ఛాంబర్ వదిలి బయటకు వెళ్ళమని కార్మికులు ఛాంబర్ లో బైఠాయించి జరిగింది. ఇంతలో కమిషనర్ పట్టణ ఎస్ఐ కి ఫోన్ చేసి పిలవడం జరిగింది.వ్రాతపూర్వకంగా కార్మికులపై కేసు రాసి ఇవ్వడం జరిగింది. చాంబర్లో ధర్నా చేయడం సరికాదని వారించడం జరిగింది. దీంతో కార్మికులు ఒక దశలో ఎస్ ఐ కాళ్లు పట్టుకొని మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి లేదా మమ్మల్ని చంపండి అని ఆయనకు మొర పెట్టుకోవడం జరిగింది. ఛాంబర్ లో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలని కార్మికుల పొట్ట కొట్టే చర్యలు మానుకోవాలని నినాదాలు ఇవ్వటం జరిగింది.మాకు కమిషనర్ హామీ ఇచ్చే వరకు మేము చాంబర్ వదిలి వెళ్ళమని కార్మికులు తెగేసి చెప్పడం జరిగింది. దీంతో కమిషనర్ కార్మికులను మేము తొలగించలేదు. కేవలం తాత్కాలికంగా పని ఆపడం జరిగిందని అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం తీసుకొని మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు బైఠాయింపు నిష్క్రమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాజు, సిఐటియు నాయకులు నాగరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు కే సుబ్బరాయుడు, యూసఫ్, పి శ్రీను, శేశిరెడ్డి, కనకయ్య, రమణ, వెంకటయ్య, అల్లూరయ్య, చెన్నకేశవులు, సుబ్రహ్మణ్యం, కేశవ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఈతకు వెళ్లి విగతజీవిగా మిగిలాడు



అగ్ని న్యూస్, గిద్దలూరు (అక్టోబర్ 28): గిద్దలూరు మండలం కేయస్ పల్లి గ్రామానికి చెందిన ఐదు మంది యువకులు సరదాగా పార్టీ కని వెళ్లగా వారిలో ఒకరు అనుమానాస్పద స్థితిలో మరణించారు. కేయస్ పల్లి సమీపంలోని వాగులో గడ్డం ఆనంద్ అనే యువకుడు అనుమానస్పద మృతి చెందాడు దీంతో బంధువులు ఆందోళన చేపట్టారు. గిద్దలూరు పోలీసు స్టేషన్ ను చుట్టు ముట్టడం తో కాస్తా ఉద్రిక్తత నెలకొంది. మిగిలిన వారిని విచారిస్తే కానీ మృతి కి గల కారణాలు తెలియవు అని జనం పేర్కొన్నారు.

## ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ సందర్శించిన

### డా . కందుల గౌతమ్ నాగి రెడ్డి




అగ్ని న్యూస్, మార్కాపురం(అక్టోబర్ 28) : హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐయస్బీ) ను డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి సందర్శించారు. ప్రొఫెసర్ డా. చందన్ చౌదరి తో కలిసి అక్కడి చర్చా కార్యక్రమాల్లో పాల్గొన్నారు . అక్కడి బోధనా పద్ధతులు , విద్యార్థులతో కలిసి అవగాహనా కార్యక్రమంలో పాల్గొని , దేశ విదేశాల్లో ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ విద్యార్థులు ప్రపంచ అగ్రగామి సంస్థల్లో డైరెక్టర్లుగా , సీఈఓ లుగా రాణిస్తున్నారని ప్రశంసించారు. ప్రపంచ లోనే అత్యున్నతమైన, అద్భుతమైన మానెజ్మెంట్ కాలేజి స్థాపనకు కృషి చేసిన నారా చంద్రబాబు దార్శనికత ఇప్పుడు మన రాష్ట్రానికి అవసరం అని తెలియజేసారు. 260 ఎకరాల సువిశాల క్యాంపస్ నందు ప్రొఫెసర్ డా . చందన్ చౌదరి తో ఉన్న సాన్నిహిత్యంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ నందు ఇంటరాక్టివ్ కర్తక్రమాల్లో పాల్గొన్నారు .డా . చందన్ చౌదరి ప్రొఫెసర్ అఫ్ ఆపరేషన్స్ మానేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (ప్రాక్టీస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముంజల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ , పుంజ్‌లోయ్డ్ ఇన్స్టిట్యూట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వానేజ్మెంట్ గా వ్యవహరిస్తారు అని తెలిపారు. ప్రొఫెసర్ చందన్ చౌదరి, ఐఐఎం ముంబై సంస్థలో డీన్ గా , రీసెర్చ్ చైర్మన్ గా పని చేసిన అనుభవం కలిగిన నిపుణులు . గతంలో పలు విదేశీ సంస్థల్లో సీఈఓ గా , మేనేజింగ్ డైరెక్టర్ గా పని చేసిన అనుభవం ఉందని డాక్టర్ గౌతమ్ నాగిరెడ్డి వివరించారు.త్వరలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ని కలిసి ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ లాంటి ఒక ప్రతిష్టాత్మకమైన సంస్థను నెలకొల్పేలా తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు . చంద్రబాబు పాలనలో ఆంధ్రరాష్ట్రం పురోగమిస్తుందని, చంద్రబాబు దార్శనికత , ముందు చూపు వల్ల హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందిందని , ఆంధ్రరాష్ట్రము భవిష్యత్తులో అన్ని రంగాల్లో ముందుండాలని , దేశంలోనే అగ్రగామి రాష్టముగా వెలుగొందాలని , దానికి కావలసిన అన్ని సహజ వనరులు , మానవ సంపద , తెలివితేటలూ ఉన్న యువత రాష్ట్రంలో ఉందని , అన్నిటికి మించి సరియైన నాయకత్వం , పటిష్టమైన ప్రణాళిక ఎన్డీఏ కూటమి అండ మనకు వరమని ప్రొఫెసర్ చందన్ చౌదరి తెలియజేసారు అని గౌతమ్ అన్నారు.



## కార్తీక మాసోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు - ఈవో చంద్రశేఖర్ రెడ్డి



(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం)శ్రీశైల మహా క్షేత్రంలో జరుగనున్న కార్తీక మాసోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వచ్చే యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పార్కింగ్ సమస్యపై దృష్టిని సారించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఈవో ప్రధాన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. కార్తీక మాసోత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ పాఠశాల ఆవరణ, ఘంటామఠం ప్రాంతం, టూరిస్ట్ బస్టాండ్‌తో పాటు, వలయ రహదారిపై కూడా వాహనాలు నిలుపుకునేందుకు ఏర్పాట్లు చేయనున్నామని వివరించారు....



## ఐదు రోజుల క్రితం వ్యక్తి మృతి

### - ఆలస్యంగా వెలుగులోకి

అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 28) : మండలం లోని రాయవరం గ్రామానికి చెందిన గుంటక సత్యనారాయణ ( 75) ఐదు రోజుల క్రితం మృతి చెందాడు. ఇంటిలో ఒంటరిగా జీవిస్తున్న సత్యనారాయణకు బీపీ షుగర్ రోగాలు ఉన్నట్లు, రోగాలకు మందులు వాడుతున్నట్లు సమీప వ్యక్తులు తెలిపారు. మృతుడు బాత్రూంలోకి వెళుతూ ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూములో పడి చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. మృతి చెంది సుమారు ఐదు రోజులు అయి ఉంటుందని, మృతుడి ఇంటిలో ఎవరు లేనందున మృతుడి ఇంటిలో నుంచి దుర్వాసనలు రావడంతో పోలీసులకు సమాచారం అందించారు.ఎస్ఐ అంకమ్మరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.







# బాణసంచా దుకాణా దారులు నిబంధనలు పాటించాలి

- అగ్నిమాపక శాఖ అధికారి రామకృష్ణ

అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 28): బాణసంచా విక్రయదారులు తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ సూచించిన నియమ నిబంధనలను పాటించాలని మార్కాపురం అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ రామకృష్ణ సూచించారు, దుకాణానికి దుకాణానికి మధ్య సూచించిన దూరం తప్పనిసరిగా ఉండాలని ప్రతి దుకాణానికి రెండు డ్రమ్ముల వాటర్ నిల్వ ఉంచుకోవాలని తెలిపారు, దుకాణాలను రేకుల షెడ్ల రూపంలో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్తు అమర్చుకునే సమయంలో షార్టేజ్ రాకుండా చూసుకోవాలన్నారు. మైనర్ లను విక్రయించే దుకాణాలలో బాయ్స్ గా ఉంచుకో రాదన్నారు. తాత్కాలిక అనుమతులు పొందిన షాపులు 29, 30, 31 తేదీలలో మాత్రమే నడుపు కోవాలన్నారు. హైదరాబాదులో జరిగిన ప్రమాద సంఘటనను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.అగ్నిమాపక సిబ్బంది నిఘా ఉంటుందని నిబంధనలకు లోబడి వ్యాపారాలు కొనసాగించు కోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు రామకృష్ణ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



# హైకోర్టులో బాలినేని కి చుక్కెదురు..!

(అగ్ని ప్రతినిధి,అమరావతి) మాజీ మంత్రి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కి హైకోర్టు లో ఎదురు దెబ్బ తగిలింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని హై కోర్టు లో పిల్ వేశారు. కాగా సోమవారం విచారణకు వచ్చిన బాలినేని పిల్ ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. ఇదిలా ఉంటే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, గతంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయాడు. అయితే వైసీపి పార్టీకి రాజీనామా చేశారు. జగన్ విధానాలు నచ్చకే రాజీనామా చేస్తున్నట్లు ఆయన రాసిన లేఖలో పేర్కొన్నారు. కాగా కొద్ది రోజుల క్రితం బాలినేని శ్రీనివాస్ రెడ్డి తన ముఖ్య అనుచరులతో కలిసి జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.

దీపావళి సందర్భంగా




అగ్ని పత్రిక ప్రకటన కర్తలకు

1.బ్యాక్ పేజీ లో పావుపేజీ యాడ్ కేవలం 2000 లకే...
2. సెంటర్ పేజీ లో పావు పేజీ యాడ్ కేవలం 1500 లకే
3. ఫ్రంట్ పేజీ లో పిల్లర్ మూడవ భాగం కేవలం 2000 లకే

వ్యాపార ప్రకటన లకు, శుభాకాంక్షల ప్రకటనలకు సంప్రదించండి..

9441533080...

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)